UTF

ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

Ph No: 27677242 Fax No: 27650366 email: aputf2000@yahoo.com

ప్రచురణార్థం

తేది: 27.12.2011

# పని దినాలలో శిక్షణ వద్దు !

# వాయిదా వేసేందుకు ఎస్‌పిడి హామీ - యుటియఫ్

డిఎస్‌సి 2008 ఉపాధ్యాయులకు పాఠశాల పని దినాలలో ఇస్తున్న వృత్యంతర శిక్షణను వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్. నారాయణ, ఐ. వెంకటేశ్వరరావు ఈ రోజు (27.12.2011)న ఆర్‌విఎం ప్రాజెక్టు డైరెక్టర్ చంద్రవదన్‌ని కలిసి ప్రాతినిధ్యం చేయగా ఆ మేరకు అంగీకారం తెలియజేశారు.

ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణ ఏదైనా సెలవు దినాలలో ఇవ్వాలని అనేక సందర్భాలలో ఉపాధ్యాయ సంఘాలు మరియు ప్రభుత్వం గతంలో తీసుకున్న నిర్ణయానికి భిన్నంగా ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండానే అధికారులు వారికి తోచిన తేదీలు నిర్ణయించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రకటిస్తున్నారు.

ప్రస్తుతం డిఎస్‌సి 2008 ఉపాధ్యాయులకు డిసెంబర్ 15 నుండి 22 వరకు(ఇంగ్లీషు) మరియు జనవరి 5 నుంచి 12 వరకు(గణితం), మూడవ దఫా 9 రోజులు (తెలుగు, సరిసరాల విజ్ఞానం) మొత్తం 25 రోజులు శిక్షణ ఇవ్వాలని షెడ్యూల్ రూపొందించారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఉపాధ్యాయులకు పని దినాలలో శిక్షణ ఇవ్వడంపై అభ్యంతరం తెలియజేసింది. ఎందుచేతనంటే అనేక జిల్లాలలో శివారు మండలాలలో అందరూ అప్రెంటిస్ ఉపాధ్యాయులతోనే పాఠశాలలు నడుస్తున్నాయి. కొన్ని పట్టణ, ఇతర ప్రాంతాలలో కూడ ఇదే పరిస్థితి ఉంది. ఈ శిక్షణ వలన ఈ పాఠశాలలు విద్యావాలంటీర్లతో గాని, డెప్యూటేషన్ పద్ధతిపైన నడస్తున్నాయి. కొన్ని పాఠశాలలో ఎవరూలేక మూతపడుతున్నాయి. ఎక్కువ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులున్న సందర్భంలో డెప్యుటేషన్‌పై పంపినా ఆ పాఠశాలల్లో విద్యా వ్యాసంగం నష్టపోతుంది. ఒకవైపు నాణ్యమైన విద్య కావాలని చెబుతూ పని దినాలు నష్టపరిచి విద్యార్థులకు నష్టం కలిగించడం సరికాదని వారు తెలియజేశారు.

కావున ఈ విద్యా సంవత్సరం ముగిసేదాకా పనిదినాల్లో ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించవద్దని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌తో ప్రాతినిధ్యం చేయగా ఆ మేరకు వాయిదా వేస్తామని హామీ యిచ్చారని యుటియఫ్ నాయులు తెలియజేశారు.

అదే విధంగా మానిటరింగ్ పేరుతో మండలానికి 4 నుండి 6 మంది ఉపాధ్యాయులు పాఠశాలల సందర్శనకు వినియోగించడాన్ని విరమించుకోవాలని, ఉపాధ్యాయులను బోధనకు తప్ప ఇతర ఆర్‌విఎం పనులకు వినియోగించడం సరికాదని కోరగా ఆ మేరకు అంగీకరించారని వారు తెలియజేశారు.

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి

# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

# A.P. UNITED TEACHERS' FEDERATION

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn, Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council vide G.O.Ms.No.287, G.A.D. Dt.9.7.1997

(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)

Chennupati Bhavan, Gaganmahal Road No.7, Domalguda, Hyderabad-29, Ph: 040-27677242. email:aputf2000@yahoo.com, Website: aputf.org

President : N. NARAYANA 9490300577 | General Secretary : I. VENKATESWARA RAO 9490300570

| Honry.President | Associate President | Associate President | Treasurer | Secretary & Chief Editor |
|---|---|---|---|---|
| Ch. Subhash Chandra Bose | P. Babu Reddy | M. Samyukta | P. Manik Reddy | Ch. Ravi |


Lr. No. Date 27.12.2011

**శ్రీయుత ముఖ్యకార్యదర్శి వారికి,**
రాజీవ్ విద్యామిషన్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాద్.

**ఆర్యా!**

**విషయం :** డిఎస్‌సి 2008 ఉపాధ్యాయులకు పాఠశాల పని దినాలలో ఇస్తున్న వృత్యంతర శిక్షణను వాయిదా వేయించాలని విజ్ఞప్తి.

***

ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణ ఏదైనా సెలవు దినాలలో ఇవ్వాలని అనేక సందర్భాలలో ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ అధికారులు ఒక అంగీకారానికి వచ్చాము. అయినా ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండానే అధికారులు వారికి తోచిన తేదీలు నిర్ణయించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రకటిస్తున్నారు.

ప్రస్తుతం డిఎస్‌సి 2008 ఉపాధ్యాయులకు డిసెంబర్ 15 నుండి తెలుగు, ఇంగ్లీషు, గణితము పరిసరాల విజ్ఞానం అంశాలపై ఒక్కొక్క సబ్జెక్టుకు 8 రోజులు చొప్పున శిక్షణ ఇస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఉపాధ్యాయులకు పని దినాలలో శిక్షణ ఇవ్వడంపై అభ్యంతరం తెలియజేస్తుంది. ఎందుచేతనంటే అనేక జిల్లాలలో శివారు మండలాలలో అందరూ అప్రెంటిస్ ఉపాధ్యాయులతోనే పాఠశాలలు నడుస్తున్నాయి. కొన్ని పట్టణ, ఇతర ప్రాంతాలలో కూడ ఇదే పరిస్థితి ఉంది. ఈ శిక్షణ వలన ఈ పాఠశాలలు విద్యావాలంటీర్లతోగాని, డెప్యూటేషన్ పద్ధతిపైన నడస్తున్నాయి. కొన్ని పాఠశాలలో ఎవరూలేక మూతపడుతున్నాయి. ఎక్కువ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులున్న సందర్భంలో డెప్యుటేషన్‌పైఐపినా ఆ పాఠశాలల్లో విద్యా వ్యాసంగం నష్టపోతుంది. ఒకవైపు నాణ్యమైన విద్య కావాలని చెబుతూ పని దినాలు నష్టపరిచి విద్యార్థులకు నష్టం కలిగించడం సరికాదు.

కావున ఈ విద్యా సంవత్సరం ముగిసేదాకా పనిదినాల్లో ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించవద్దని మనవి చేస్తున్నాము. లేనియెడల శిక్షణా కార్యక్రమాలను బహిష్కరించడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

భవదీయులు

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి

తగు చర్య నిమిత్తం ప్రతులు ఈ క్రిందివారికి సమర్పించడమైనది
1. శ్రీయుత పాఠశాల విద్యాశాఖమంత్రి గారికి
2. శ్రీయుత ప్రాజెక్టు డైరెక్టర్, ఆర్‌విఎం వారికి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P. UNITED TEACHERS' FEDERATION
Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn, Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council vide G.O.Ms.No.287, G.A.D. Dt.9.7.1997
(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)
Chennupati Bhavan, Gaganmahal Road No.7, Domalguda, Hyderabad-29, Ph: 040-27677242. email:aputf2000@yahoo.com, Website: aputf.org

President : N. NARAYANA 9490300577
General Secretary : I. VENKATESWARA RAO 9490300570

| Honry.President | Associate President | Associate President | Treasurer | Secretary & Chief Editor |
|---|---|---|---|---|
| Ch. Subhash Chandra Bose | P. Babu Reddy | M. Samyukta | P. Manik Reddy | Ch. Ravi |


Lr. No.

Date: 27.12.2011

**శ్రీయుత ముఖ్యకార్యదర్శి వారికి,**
రాజీవ్ విద్యామిషన్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాద్.

**ఆర్యా !**

**విషయం :** మానిటరింగ్ పేరుతో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను పాఠశాల విధుల నుండి బయటకు పంపించడం – నిలుపుదల చేయాలని విజ్ఞప్తి.

***

ప్రాథమిక పాఠశాలలను మానిటరింగ్ పేరుతో రాష్ట్ర టీమ్‌లతోపాటు జిల్లా, మండలాలలో పాఠశాలలను సందర్శించేందుకు మండలానికి 4 నుండి 6 మంది చొప్పున ఈ పనికి వినియోగించడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. ఒకవైపు విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులు పాఠశాల విధులలోనే ఉండాలని చెబుతూ ఇంత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను ఈ పనికి వినియోగించడం సరికాదు.

ఈ మానిటరింగ్ పనికి వేరే ప్రత్యామ్నాయాలు చూడాలని కోరుతున్నాము. ఉపాధ్యాయులను ఈ పని నిమిత్తం వేరే మండలాల పాఠశాలలకు పంపడం సరికాదని తక్షణం నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

భవదీయులు

**(ఎన్. నారాయణ)**
అధ్యక్షులు

**(ఐ. వెంకటేశ్వర రావు)**
ప్రధానకార్యదర్శి